## ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

**- స్పందనలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**



**కడప క్రైం, జనవరి 9, ప్రభాతవార్త:**

జిల్లాలో బాధితులు పోలీసుశాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్ స్పందన కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్సు ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 10 జనవరి 2023


## స్పందన ఆర్జీలను త్వరితగతిన పరిష్కారం

**-జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు**



**రాయచోటి.జనవరి 09 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు సానుకూలంగా స్పందించి ప్రతి ఒక్కరి కేసు విషయాలను కూలంకుశంగా అడిగి తెలుసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స్పందన పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయంచేయాలని ఎట్టి పరిస్థితులలో కూడా స్పందన పిర్యాదులు పట్ల అలసత్వం వహించకూడదని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్త తగాదాలు మరియు ఇతరత్రా కారణాలతో పిర్యాదులు వచ్చాయి. సుమారు 52 మంది వారి సమస్యలను స్పందన ద్వారా విన్నవించుకున్నారు.

# అప్పులిచ్చి ఊబిలో ఏపీఎండీసీ

- **పేరుకుపోతున్న బకాయిలు, ఏటా పెరిగిపోతున్న రుణభారం**
- **బంగారు బాతును తలపిస్తున్న వైనం**
- **మేల్కోని యాజమాన్యం**
- **ఏపీఎండీసీకి అప్పు ఎప్పుడైనా ముప్పే అంటున్న ఆర్థిక విశ్లేషకులు**
- **పాత పద్ధతి మారని అధికారులు**



**ఓబులవారిపల్లె, జనవరి 9, ప్రభాతవార్త:**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఏపీఎండీసీ కొందరి కాంట్రాక్టర్లకు, వాపారులకు అప్పుల రూపేనా కాసులు కురిపించే కామధేనువుగా మారింది. ఏపీఎండీసీ నిబంధనలను అవకాశంగా తీసుకొని తనకా పద్ధతిలో ఇబ్బడిముబ్బడిగా అప్పు తీసుకుంటున్నారు. అప్పునకు కాదేదీ అనర్హం.. ఆస్తులను షూరిటీగా చూపించి అందిన కాడికి లాగేసుకుంటున్నారు. ఇలాంటి వారందరికీ సంస్థ బంగారు బాతుగా మారింది. ఏపీఎండీసీ మంగంపేట శాఖలో పలు కాంట్రాక్టర్లున్నారు. వివిధ రకాల వ్యాపారులు బెరైటీస్ వ్యాపారాలు నిర్వహిస్తూ ఉంటారు. ఈ కాంట్రాక్టర్ల కంపెనీ నిర్వహణ కోసం ఆర్థిక వనరులు అవసరం. ఇలాంటి వారు తమకున్న రాజకీయ, ఆర్థిక పలుకుబడి, పరపతితో సంస్థ నుంచే రుణ రూపంలో ఆర్థిక లబ్ధి పొందుతూ ఉంటారు. సంస్థకు అనుబంధంగా ఉన్న ఇలాంటి వారు దూరం కాకూడదన్న ఉద్దేశంతో సంస్థ ఆర్థిక చేయూతనిస్తున్నారు. ఇది వారు అవకాశంగా తీసుకొని కొందరు వ్యాపార లావాదేవీల కోసం అడ్డూ అదుపు లేకుండా ఆర్థిక లబ్ధి పొందుతున్నారు. కొందరు నిర్దేశిత గడువులో తీసుకున్న రుణాన్ని చెల్లించలేకపోతున్నారు. కొన్ని కంపెనీలు దివాలా తీసి మూసేస్తున్నారు. నిబంధనల మేరకు తీసుకున్న అప్పులు చెల్లించలేక ఎగనామం పెట్టేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు తలలు బాదుకుంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. రోజు రోజుకు మొండి బకాయిలు తడిసి మోపెడవుతున్నాయి. కాంట్రాక్టర్లు, వ్యాపారులు రాజకీయ బడా బాబులు వారి స్థాయిని బట్టి కోట్లాది రూపాయలు ఎగమనామం పెడుతున్నారు. చిన్నస్థాయి కాంట్రాక్టర్లకు, వ్యాపారులకు రుణాలు ఇవ్వడానికి ఎక్స ప్రశ్నలు వేసే యాజమాన్యం ఎగనామం పెట్టే వారికి ఎలా ఇస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిబంధనల్లోని లొసుగులను ఆసరాగా తీసుకొని అప్పు తీసుకున్న సంస్థ పేరు మార్చుకొని మరొక సంస్థను సృష్టించి అప్పు పొందుతున్నారు. ఇందుకు అదికారులు సహకరిస్తున్నారనే పలువురు గుసగుసలాడుతున్నారు. బంగారు బాతు లాంటి ఏపీఎండీసీ సంస్థను గుడ్డును గుడ్డులా కాకుండా మొత్తం తినేయాలనే కొందరు భావిస్తున్నారని ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. ఈ నిబంధనలు అడ్డు రావడంతో కొందరి ప్రయత్నాలు ఫలించలేదనే చెప్పవచ్చు. అయినప్పటికీ కామ దాన దండోపాయాలు వినియోగించేందుకు కొందరు బడా బాబులు వెనుకాడడం లేదనే చెప్పవచ్చు. కనీస నిబంధనలు పాటించకుండా బెరైటీస్ ఖనిజాన్ని అప్పుల రూపంలో ఇప్పించుకుంటూ పోతే సంస్థకు ఎప్పుడైనా అప్పు ముప్పే అని ఆర్థిక విశ్లేషకులు, నిపుణులు విశ్లేసిస్తున్నారు. ఒక ఎక్స్‌పోర్టు కంపెనీ పలు కంపెనీలు మరియు ఐ అనే కంపెనీ గత టీడీపీ ప్రభుత్వంలో రూ.40కోట్లు ఎగనామం పెట్టగా ప్రస్తుతం మరో రాజకీయ వ్యాపారవేత్తలు 50వేల టన్నులు షూరిటీతో మరికొంత మంది బడా బాబులు వ్యాపారాల పేరుతో కోట్ల రూపాయలు విలువ చేసే ఖనిజాన్ని అప్పుగా తీసుకోవడం వారికి సంస్థ అధికారులు ఒత్తిసు పలకడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఓ పారిశ్రామికవేత్త రూ.6కోట్లు మరో వ్యాపారి రూ.3కోట్లు, చిన్న పరిశ్రమ పారిశ్రామికవేత్తలు రూ.5 నుంచి రూ. 20లక్షల వరకు ముగ్గురాయి రుణ రూపంలో తీసుకొని వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. గతంలో ఏపీఎండీసీ ఎండీలు చేసిన పొరపాట్లు ప్రస్తుతం విదులు నిర్వహిస్తున్న ఎండీ అదే తరహాలో కొనసాగిస్తున్నారని విమర్శలున్నాయి. ప్రతిపక్ష పార్టీ నాయకులు స్థానికులు మరికొందరు ఆరోపిస్తున్నారు. సంస్థ మనుగడకు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదురవుతాయని పలువురు ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 50వేల టన్నులు సంస్థ స్టాక్ మార్కెట్ నుంచి చెన్నై తరలించేందుకు ఎక్స్‌పోర్టు మధ్య సమన్వయ లోపం ఏర్పడినట్లు ఆరోపణలున్నాయి. ఏది ఏమైనా ఏపీఎండీసీ సంస్థకు అప్పు ఎపుడ్పైనా ముప్పే అని ఎలాంటి ప్రలోభాలకు అధికారులు లోను కాకుండా ఇప్పటికైనా గతంలో చేసిన పొరపాట్లు పునరావృతం కాకుండా సంస్థ పై అధికారులు పునరాలోచించి బెరైటీస్ ఖనిజాన్ని అప్పుల రూపంలో ఎంపిక చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ల ఓటర్లలో అభ్యంతరాలు ఉంటే తెలపండి

**జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్**



**రాయచోటి.జనవరి 09 ప్రభాతవార్త :**

ఎన్నికల కమీషన్ ఆదేశాలమేరకు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గ్రాడ్యుయేట్లు, టీచర్ల ఓటర్లు జాబితాలో అభ్యంతరాలు ఉండే తెలియజేయవచ్చునని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో మొత్తం 46318 మంది గ్రాడ్యుయేట్‌లు, ఇందులో పురుషులు 30963 మంది, స్త్రీలు 15349 మంది ఇతరులు 6 మంది గ్రాడ్యుయేట్లు ఓటర్‌లు ఉన్నారన్నారు. జిల్లాలో మొత్తం 43 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయన్నారు. రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు రాజంపేట నియోజవర్గంలో పురుషులు 5659, స్త్రీలు 2809, ఇతరులు 01, మొత్తం8469, కోడూరు నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఓటర్లు పురుషులు 4218, స్త్రీలు 1913 మొత్తం 6131 మంది ఓటర్లు, రాయచోటి నియోజవకర్గంలో పురుషులు 5549, స్త్రీలు 2389 ఇతరులు 4 మొత్తం 7942 మంది, తంబళ్లపల్లిలో పురుషులు 4254, స్త్రీలు 1994 మొత్తం 6248 మంది ఓటర్లు, పీలేరు నియోజకవర్గంలో పురుషులు 6290, స్త్రీలు 2898 మొత్తం 9188 మంది, మదనపల్లి నియోజకవర్గంలో పురుషులు 4993, స్త్రీలు 3346 ఇతరులు 01 మొత్తం 8340 మంది ఓటర్లు ఉన్నారన్నారు. టీచర్‌ల ఎమ్మెల్సీ స్థానానికి సంబందించి జిల్లాలో మొత్తం 3565 మంది ఓటర్లు ఉన్నారని, పురుషులు 2338 మంది, మహిళలు 1227 మంది ఓటర్లు ఉన్నారన్నారు. రాజంపేట నియోజకవర్గంలో పురుషులు 455, స్త్రీలు 237 మొత్తం 692 మంది ఓటర్లు, కోడూరు నియోజకవర్గంలో పురుషులు 342, స్త్రీలు 187 మొత్తం 529 మంది, రాయచోటి నియోజకవర్గంలో పురుషులు 581, స్త్రీలు 229 మొత్తం 8120 మంది, తంబళ్లపల్లిలో పురుషులు 128, స్త్రీలు 45 మొత్తం 173 మంది, పీలేరు నియోజకవర్గంలో పురుషులు 395, స్త్రీలు 144 మొత్తం 539 మంది, మదనపల్లి నియోజవకర్గంలో పురుషులు 437, స్త్రీలు 385 మొత్తం ఓటర్లు 822 మంది ఉన్నారన్నారు. వీటికి సంబందించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే రెండు రోజులలోగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో సత్యనారాయణ, ఆర్డీవోలు రంగస్వామి, కోదండరామిరెడ్డి, మురళీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అల్లాబకస్, బిజెపి శివగంగిరెడ్డి, బహుజన సమాజ్ పార్టీ యుగందర్, సిపిఐ సిద్దిగాళ్ల శ్రీనివాసులు, టీడీపి గాజుల ఖాదర్‌బాష, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడలతో అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చు

**క్రికెట్ క్రీడాకారులను ఉత్తేజపరిచిన ఎమ్మెల్యే కొరముట్ల**

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 9 ప్రభాతవార్త**

క్రికెట్ క్రీడలతో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చునని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి తనయుడు రామిరెడ్డి రాజ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడలను ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ధ్వజారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ క్రికెట్ క్రీడ ఒక శారీరక వ్యాయామ క్రీడ అని, దీంతో ప్రతిభ కనబరిస్తే అంతర్జాతీయ స్థాయికి తీసుకెళుతుందని ఆయన అన్నారు. బాల్యదశ నుంచే క్రికెట్ క్రీడ అంటే చాలా ఇష్టమని, విద్యార్థిదశలో ఎంతో క్రీడావైభవాన్ని రుచి చూశానని ఆయన అన్నారు. విద్యార్థులు అత్యంత పేరు ప్రఖ్యాతులున్న ఈ క్రీడను ఆడితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని ఆయన అన్నారు. ముఖ్యంగా కెఎస్ అగ్రహారం నందు ఈ క్రీడలు నిర్వహిస్తున్న రామిరెడ్డి రాజ్‌కుమార్‌రెడ్డి అభినందనీయులని ఆయన అన్నారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 16 వరకు ఈ క్రీడలను జరుపుతారని, గెలిచిన క్రీడాకారులకు మొదటి బహుమతి 50 వేలు, 2వ బహుమతి 25 వేలు ఇస్తున్నారని అన్నారు.



క్రికెట్ క్రీడల్లో టాస్ వేస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పంజం, ధ్వజారెడ్డి, సాయిలు

అనంతరం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డిలు క్రికెట్ ఆడి పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, వైసిపి నాయకులు సుధాకర్‌రాజు, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్‌కండ్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు, సర ్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, దార్ల చంద్రశేఖర్, ఆనాల చెంగల్‌రెడ్డి, అన్వర్‌బాషా, కరిముల్లా, కొప్పల శంకరయ్య, దొంతిరెడ్డి రాజారెడ్డి, రమణారెడ్డి, మండలానికి చెందిన వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 108 వెళ్లే దారిలేక రోగినే ఎద్దుల బండిపై 108 వరకు తరలింపు

**స్పందించని ప్రజా ప్రతినిదులు, అధికారులు**



**కమలాపురం, జనవరి 9, ప్రభాతవార్త:**

కమలాపురం నియోజకవర్గంలోని గోపులాపురం, పాచికలపాడు గ్రామాలకు దారి లేక అత్యవసర పరిస్థితుల్లో 108 వాహనం కూడా గ్రామాల్లోకి రాలేక రైల్వే మోరీ వద్దనే ఆగిపోయిన సందర్భం సోమవారం ఉదయం జరిగిన హృదయవిదారక సంఘటన చూపరులను కలచివేసింది. వివరాల్లోకి వెళ్తే దళిత మహిళ సారమ్మ అనారోగ్యంతో బాధపడుతూ 108ను ఆశ్రయించింది. అంబులెన్స్ గ్రామంలోకి వచ్చే దారి లేక రైల్వే వంతెన వద్దనేఆగిపోయింది. రోగి బంధువులు ఎద్దుల బండిపై 108 వాహనం వరకు తరలించి అనంతరం వాహనంలోకి ఎక్కించారు. ఇంకా ఎంత కాలం మాకీ అగచాట్లని గోపులారం, పాచికలపాడు ప్రజలు వాపోతున్నారు.

**కమలాపురంలోనూ ఇదే పరిస్థితి**

ఇదే విధంగా కమలలాపురం పట్టణం రైల్వేగేటు పక్కనే గల వంతెన కింద కూడా నెలల తరబడి వర్షపు నీరు, మురికి నీరు నిలిచి వాహనరాకపోకలు నిలిచిపోయాయి. నిత్యం అటువైపు తిరుగుతున్న ప్రజా ప్రతినిదులకు సమస్య గురించి తెలిసినా పట్టించుకోని వైనం. వాహనదారులు రైల్వేగేటు మూసేసిన సందర్భంలో ఎంత అత్యవసర పరిస్థితుల్లో అయినా సరే గేటు వద్ద వేచి చూడాల్సిందే తప్ప చేసేదేమీ లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా పదుల సంఖ్యలో పొక్లైన్లు, డోజర్లు, రోడ్డు రోలర్ జిల్లా అధికారగణం మొత్తం వచ్చి ఆఘమేఘాల మీద పనులు ఏశారు. కానీ అదే పనిలో పనిగా ఈ వంతెన కింద ఉన్న నీటిని దారి మళ్లించాలనే ప్రయత్నం కూడా చేయకపోవడం శోచనీయమని ప్రజలు విమర్శిస్తున్నారు.

## జగనన్న లేఔట్లలో ఇళ్ల నిర్మాణాల పనులు ముమ్మరం చేయండి

**కలెక్టర్ విజయరామరాజు**

**కడప, జనవరి 9 ప్రభాతవార్త :**



సోమవారం కలెక్టరేట్ సభాభవన్ నుండి జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ట్రైనీ కలెక్టర్ రహుల్ మీనా, హౌసింగ్ పి.డి. కృష్ణయ్యల తో కలిసి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి,మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, ఓటీఎస్ ప్రక్రియల యాక్షన్ ప్లాన్‌తో పాటు అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, పురోగతి, సర్వీసు రిక్వెస్టులు-పరిష్కారాలు తదితర అంశాలతో కూడిన ఎజెండాలపై ఆర్డీవోలు, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, అధికారులతో కలెక్టర్ విజయరామరాజు నేరుగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ్ రామ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు.. ప్రతి ఒక్కరూ.. నిబద్ధతతో పని చేయాలన్నారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వారం ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. ప్రధానంగా జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని.. ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ పూర్తయినవి, పూర్తి కానివీ, గ్రౌండింగ్ స్టార్ట్ అయినవి, మేస్త్రీలతో టై అప్, ఇసుక, ఐరన్, సిమెంట్ మొదలైన మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి.. నిర్మాణ పలనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని.. ఆదేశించారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇంపార్టెన్స్ ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని పేర్కొన్నారు. జగనన్న గృహ నిర్మాణాలలో ముఖ్యంగా విద్యుత్, నీటి సరఫరాకు త్వరితగతిన అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రతిరోజు సమీక్ష చేయాలన్నారు. గృహ నిర్మాణ పనుల్లో అధికారులు చిత్త శుద్దితో పనిచేసి నిర్దేశించిన, ఆశించిన పురోగతిని చూపాలని అన్నారు. అధికారులు చేసిన పనిని ఆన్ లైన్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రాధాన్యత భావన నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్‌డిఓలు ధర్మ చంద్రా రెడ్డి, వెంకట రమణ, శ్రీనివాసులు, వెంకటేష్, వివిధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహాశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

## అవ్వా తాతల ఆనందమే జగన్ ప్రభుత్వ లక్ష్యం

**- పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లె, జనవరి 9, ప్రభాతవార్త:**

అవ్వా తాతల ఆనందమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని వైఎస్ఆర్‌సిపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లె లోని ఎంపీడీవో సభాభవనంలో జరిగిన నూతన పెన్షన్ల పంపిణీలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలో వర్షాలు సమృద్ధిగా కురిశాయన్నారు. గతంలో ఎవరైనా చనిపోతే పెన్షన్లు ఇచ్చే వారని, అర్హత ఉన్న వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సంకల్పించారన్నారు. అదే స్ఫూర్తితోనే సీఎం జగన్ అర్హులందరికీ పెన్షన్లను అందిస్తున్నారన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలంలో 135 పెన్షన్లు కొత్తవి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నాగప్రసన్నలక్ష్మి, ఎంపీడీవో వెంకట రమణారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ కర్ణ విశ్వనాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సమరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచులు వెంకట నారాయణరెడ్డి, బాబు, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, శంకర్ నాయుడు, లక్ష్మీ నారాయణ, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పలవురు వైసీపీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమ పథకాల సారథి సీఎం జగన్**

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించి సంక్షేమ సారథి, పథకాల రారాజుగా సీఎం జగన్ పేరొందారని వైఎస్ఆర్‌సిపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. లక్కిరెడ్డిపల్లె మండలం దప్పేపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి గడప గడపలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుంటుంబం ఎంత మేరకు ప్రభుత్వ పథకాల ద్వారా ఎంత లబ్ధి పొందారో వివరించారు. పలు ప్రాంతాల్లో ప్రజలు తమ సమస్యలను వివరించడంతో ఆయన అక్కడికక్కడే పరిష్కరించేలా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, జడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ కర్ణపు విశ్వనాథ్‌రెడ్డి, వ్యవసాయశాఖ సలహా మండలి సభ్యులు రవిరాజు, ఉప మండలాధ్యక్షుడు సమరసింహారెడ్డి, గంగమ్మ ఆలయ ఛైర్మన్ నరసింహారెడ్డి, తహసీల్దార్ నాగప్రసన్నలక్ష్మి, ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, ఏపీఎస్ పీడీసీఎల్ ఏఈ కిశోర్, ఉద్యానశాఖాధికారి నాగవేణి, ఉప సర్పంచ్ నరేష్, వైఎస్ఆర్‌సిపీ నాయకులు నాని బార్ సిద్ధారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, అంబాబత్తిన రమేష్, ధర్మారెడ్డి, బీసీ సెల్ విజయ భాస్కర్, జయచంద్రారెడ్డి, రాజారెడ్డి, రంగారెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, డీలర్ రంగారెడ్డి, శంకర్‌రెడ్డి, నందకుమార్‌రెడ్డి, మల్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, కదిరప్ప, నాగప్ప, చిన్న ఓబులేసు, పెద్ద ఓబులేసు, ముమ్మనబోయిన ఓబులేసు, ఎంపీటీసీలు లక్ష్మీనారాయణ, శంకర్‌నాయుడు, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, జనార్దన్‌రెడ్డి, మహేంద్రబాబు, వెంకటరామిరెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ కిశోర్, వెలుగు ఏపీఎం నిరంజన్, హౌసింగ్ ఏఈ జనార్దన్, ఎంఈవో చక్రే నాయక్, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, భాస్కర్, రవి ఆచారి, వైఎస్ఆర్‌సిపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు

సంకల్ప యాత్ర చేపట్టి నాలుగేళ్లు పూర్తి - ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**బద్వేలు, జనవరి 09 ప్రభాతవార్త :**

ప్రజా సంకల్ప యాత్రలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజల కష్టాలు విని ప్రతి పేదవాడికి న్యాయం చేయాలని సంక్షేమ పథకాల ద్వారా ఆ కుటుంబం అండగా ఉండాలని ముఖ్యమంత్రి అయ్యాక చేపట్టిన ప్రతి పథకం పేదవారికి దరి చేరిందని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. ప్రజా సంకల్ప యాత్ర పూర్తయి నాలుగేళ్లు అవుతున్న సందర్భంగా పట్టణంలోని పోరుమామిళ్ళ బైపాస్ రోడ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంకల్ప యాత్రలో అన్ని వర్గాల సమస్యలు విన్న జగన్‌మోహన్ రెడ్డి ఏ వర్గానికి ఏ విధంగా న్యాయం చేస్తే సంతోషంగా ఉంటారని భావించి ముఖ్యమంత్రి అయిన అనతి కాలంలోనే కులాలు, వర్గాలు, మతాలు, పార్టీలు అని చూడకుండా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలనే సంకల్పంతో ముందుకెళ్ళారన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, చేనేత నేస్తం, డ్వాక్రా రుణాలకు వడ్డీలు చెల్లింపుతో పాటు వారి అకౌంట్‌లో నగదు జమ లాంటి ఎన్నో కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కూడా కేటాయించడం జరిగిందని, రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి సమానంగా జరగాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ముందుకెళుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, ఏపి సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయి కృష్ణ, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ డా॥ మునెయ్య, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, బంగారు శీనయ్య, రూపరాంపేట శివాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ మడకల రఘురామిరెడ్డి, పంగా చెన్నకృష్ణా రెడ్డి, సింగసాని శివయ్య, పుత్తా శ్రీరాములు, భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, వైసీపీ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, బండి చెన్నయ్య, శ్రీనివాసులురెడ్డి, తోటా నాగేశ్వరరావు, బిజ్జం రమణ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సౌమ్యనాథస్వామి ఆలయ నిధుల స్వాహాపై విచారణకు ప్రభుత్వం ఆదేశం

**సిఎంకు నిధుల దుర్వినయోగంపై భారీగా ఫిర్యాదులు**

**దసరా ఉత్సవాలు, వరదల సమయంలో భారీగా నిధులు స్వాహా**

**విచారణ అధికారిగా దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శివయ్య**




నందలూరు సౌమ్యనాథస్వామి ఆలయం, వార్త ప్రధాన సంచికలో సోమవారం వెలువడిన వార్తా కథనం

**రాజంపేట అర్బన్, జనవరి 9 ప్రభాతవార్త**

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన నందలూరు సౌమ్యనాథస్వామి ఆలయంలో నిధుల స్వాహాపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. వెంటనే అవకతవకలపై నివేదిక పంపాలని ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం 'వార్త' ప్రధానసంచికలో 'ఆలయ నిధులు స్వాహా - నందలూరు ఆలయంలో నిధుల దుర్వినియోగం ఆరోపణలు, టిటిడిలో విలీనమవుతుందని తెలిసే చేశారా? శీరి ్షకన వార్తలు వెలువడడంతో రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ జవహర్‌లాల్‌నాయక్ స్పందించారు. ఆలయంలో నిధుల దుర్వినియోగంపై విచారణకు ఆదేశించినట్లు సమాచారం. ఈ మేరకు అన్నమయ్య జిల్లా దేవాదాయశాఖ అధికారి విశ్వనాథ్ వార్త కథనం మేరకు సమగ్ర నివేదిక పంపాలని టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివయ్యను ఆదేశించారు. వార్త దినపత్రికలో వెలువడిన కథనం నందలూరులో సంచలనం సృష్టింఇంది. ఎందరో భక్తులు ఆలయ అభివృద్ధి కోసం స్వామిపట్ల విశ్వాసంతో లక్షల రూపాయల సొమ్ము హుండీలో కానుకలుగా వేశారు. నిధులు దుర్వినియోగంపై సర్వత్రా చర్చణీయాంశమైంది. విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు దసరా ఉత్సవాల సందర్భంగా నిధులు పక్కదారి పట్టినట్లు సమాచారం. దొంగ బిల్లులు సృష్టించి నిధులు కాజేశారని తెలిసింది. దదసరా ఉత్సవాలకు పెద్దఎత్తున ప్రొద్దుటూరు, మైదుకూరు, కడప, నందలూరుకు చెందిన దాతలు విరాళాలు అందజేసినట్లు తెలిసింది. అలాగే భారీ వర్షాలతో ఆలయంలోకి నీరు చేరిన సమయంలో వాటిపేరుతో నిధులు దుర్వినియోగం చేసినట్లు సమాచారం. అదేవిధంగా సౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాల సమయంలో కూడ దాతలు వివిధ కార్యక్రమాలకు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా కూడ దొంగబిల్లులు సృష్టించి నిధులు స్వాహాన చేసినట్లు తెలిసింది. మరోవైపు వార్త దినపత్రికలో వెలువడిన కథనాల ఆధారంగా ఆలయంలో జరిగిన అవినీతిపై సిఎంకు స్థానిక వైసిపి నాయకులు ఫిర్యాదుచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కూడ ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. మంగళవారం ఆలయంలో నిధుల దుర్వినియోగంపై విచారణకు అధికారులు రానున్నట్లు తెలిసింది.

## ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా కన్వీనర్లు

**ఎం.పి. అవినాష్ రెడ్డి**


వార్త IVవ పేజీలో

## స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలి

ఎంఎస్ఓ నాగరాజు,ఎమ్మార్వో జీవన్ చంద్రశేఖర్

గోపవరం,జనవరి 9 ప్రభాతవార్త;



స్పందనా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలి అని మండల ప్రత్యేకాదికారి ఎం,నాగరాజు తాహశీల్దారు జీవన్ చంద్రశేఖర్‌లు సంయుక్తంగా పేర్కొన్నారు.స్ధానిక తాహశీల్దారు కార్యాలయంలో సోమవారం స్పందనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు విలేఖరులతో మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు స్పందన కార్యక్రమలో అందుబాటులో ఉంటారన్నారు.వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేద్రానికి వెళ్లినా వాటిని పరిస్కరించాల్సింది స్ధానిక అధికారులే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు.ఈ మేరకు స్ధానికంగా నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలన్నారు. అదే విదంగా ఆ యా శాఖాదికారులంరూ తప్పని సరిగ్గా స్పందనా కార్యక్రమానికి హాజరు కావాలని వారు కోరారు.ఎంపిడిఓ హరినారాయణ మాట్లాడుతూ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మిదేవి,పిఆర్ఏఈ చిట్టిబాబు,ఎపిఓ జయచంద్ర,ఎపిఎం శివప్రసాద్,ఎఓ అరవింద నాయక్,ఆర్ఐ అమర్‌నాద్‌రెడ్డి,ఆయా శాఖాదికారులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి ఘనంగా పూజలు

జమ్మలమడుగు, జనవరి 9, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మండలం గండికోట పంచాయతీ పరిధిలోని కొట్టాలపల్లె గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవర సందర్భంగా పెద్దమ్మ తల్లిని సోమవారం తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి దర్శించుకొని ఘనంగా పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో రాము, హరి, సూర్యనారాయణ, రమణ, తేజ, వెంకట నారాయణ, గురివిరెడ్డి, నడిపెన్న, గురుమోహన్, చలపతి, శ్రీను, కృష్ణమూర్తి తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ ఫెన్సింగ్‌ను తొలగించాలి

జమ్మలమడుగు, జనవరి 9, ప్రభాతవార్త:



జమ్మలమడుగు పట్టణంలోని స్ధానిక ముద్దనూరు రోడ్డులో పతంగి రామన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అక్రమ ఫెన్సింగ్ వేయడం జరిగిందని అధికారులు వెంటనే తొలగించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మలమడుగులోని పతంగి రామన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం అన్యాక్రాంతం అవుతున్నదన్నారు అక్రమ ఫెన్సింగ్‌పై స్ధానిక మండల విద్యాశాఖాధికారికి, ప్రొద్దుటూరు డిప్యూటీ డీఈవో కార్యాలయం అధికారికి ఫోన్ ద్వారా అనుమతి ఎవరిచ్చారని అడగగా ఎవరూ అనుమతులు ఇవ్వలేదని సమాధానం చెప్పారన్నారు. ఇప్పటికైనా అక్రమ ఫెన్సింగ్ తొలగించాలని, మైదానాన్ని కాపాడాలని పరిశుభ్రత చేయాలని లేనిపక్షంలో విద్యార్థులు, యువకులతో కలిసి పీఆర్ క్రీడా మైదానం పరిరక్షణ ఉద్యమం చేపడతామని తెలిపారు.

## ప్రతి పథకం రైతుల ముంగిటకు

– మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి

జమ్మలమడుగు, జనవరి 9, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో క్షేత్రస్థాయి సిబ్బందితో వ్యవసాయశాఖ పథకాల అమలు తీరు, పంట నమోదు పని తీరు గురించి సమావేశం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఏడీఏ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఆర్‌బీకే సిబ్బంది ప్రతి ఒక్కరూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పతకాన్ని రైతులకకు చేరవేయడమే తమ లక్ష్యమన్నారు. మండల వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆర్‌బీకే సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క రైతుతో సోదర భావంతో మెలగాలని ప్రతి రైతుకు అందుబాటులో ఉండాలని తెలిపారు. వ్యవసాయశాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకాన్ని రైతుల ముంగిటకు తీసుకెళ్లి ప్రతి రైతు లబ్ధి పొందేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే రబీలో సాగు చేసిన పంటలలో నిర్ణయించిన ప్రకారం పంట కోత ప్రయోగాలు ఎంపిక చేసి నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. రైతు భరోసా కేంద్రాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, వ్యవసాయ సహాయకులు మరియు ఉద్యాన సహాయకులు, ఎంఈవోలు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రి అభివృద్ధిలో కమిటీ కృషి భేష్

తంబళ్లపల్లె, జనవరి 9, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధిలో ఆసుపత్రి కమిటీ సభ్యుల సహకారం మరువలేనిదని మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి కొనియాడారు. సోమవారం జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశం మెడికల్ అధికారి పావని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మధ్యకాలంలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలు, ఖర్చుల నిధుల వివరాలను కమిటీ సభ్యులకు తెలిపారు. అదే విధంగా భవిష్యత్తులో ఆసుపత్రిలో జరుగుతున్న పనులు పూర్తయితే ఆసుపత్రిలో అత్యాధునిక పరిజ్ఞానంతో వైద్య నిపుణులు, ప్రత్యేక పరీక్షలతో కూడిన వైద్య సేవలు అందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్‌కుమార్, కమిటీ సభ్యులు మెడికల్ నారాయణరెడ్డి, రామ్మూర్తి, ఎర్రగుండ్ల శివారెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్‌కార్డును ఇచ్చి ఆదుకోండి

స్పందనలో ఆర్డీఓకు వినతి

మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :



రేషన్‌కార్డు ఇచ్చి ఆదుకోవాలంటూ రూరల్ మండలంలోని అడవిలోపల్లి గ్రామానికి చెందిన ప్రజలు ఆర్డీఓ ఎంఎస్. మురళికి విన్నవించారు. సోమవారం సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు విన్నవించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరూ రేషన్‌కార్డు ధరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామన్నారు. అనంతరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై ఆర్డీఓకు విన్నవించారు. ముఖ్యంగా పెన్షన్లు, హౌసింగ్, భూ సమస్యలపై ప్రజలు విన్నవించుకోవడం జరిగింది. స్పందనాలో వచ్చిన సమస్యల పరిష్కారానికి గడువులోపు పరిష్కరిస్తానని ఆర్డీఓ తెలిపారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కురబలకోట, జనవరి 9 ప్రభాతవార్త :

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేపట్టి నాలుగేళ్ళు పూర్తి అయిన సందర్భంగా సోమవారం కురబలకోట, తట్టివారిపల్లె, ముదివేడు గ్రామాల్లోని వైఎస్.విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో సర్పంచ్ ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, ఎంపిటిసి ఆనందరెడ్డి,నాయకులు ముస్తక్, మనోహర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి భోజనం కన్నా బాగుందమ్మా

తంబళ్లపల్లె, జనవరి 9, ప్రభాతవార్త:



విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనం ఇంటి భోజనం కన్నా రుచిగా, వుచిగా ఉందని ఎంపీడీవో ఆనంద్ కుమార్, ఎంఈవో త్యాగరాజులు కుకింగ్ కమిటీ ప్రధానోపాధ్యాయురాలును ప్రశంసించారు. సోమవారం వారు తంబళ్లపల్లె తూర్పు హరిజనవాడ పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనంతో పాటు జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించి సంతృప్తి చెందారు. అదే విదంగా విద్యాబోధన, ఇంగ్లీష్ మీడియంపై పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రావడంతో ఉపాధ్యాయులు అభినందించారు.

## దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీతో సత్ఫలితాలు

తంబళ్లపల్లె, జనవరి 9, ప్రభాతవార్త:



దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ ద్వారా మంచి ఫలితాలు లభిస్తున్నట్లు ఎంఈవో త్యాగరాజు ఎంపీడీవో ఆనంద్‌కుమార్‌కు వివరించారు. సోమవారం భవిత సెంటర్‌ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్ట్ సరళకుమారి దివ్యాంగ విద్యార్థులకు వారి అవయవ లోపాలకు అనుగుణంగా తెరపీ చేస్తున్నట్లు చేసి చూపించారు. అదే విధంగా ఉపాధ్యాయురాలు బుద్ధి దివ్యాంగ పిల్లలకు సరళమైన పద్ధతిలో వారి ఆలోచన విధానానికి అనుగుణంగా విద్యా బోధన చేయడంతో పాటు వారికి పౌష్టికాహారం అందివ్వడం జరిగి జాగ్రత్తగా ఇళ్లకు చేర్చడం చేస్తున్నట్లు చెప్పారు. భవిత కేంద్రం ద్వారా ఇప్పటికే చాలా మంది విద్యార్థులు తమ బుద్ధి మాంద్యత లోపాలను క్రమ క్రమంగా అధిగమిస్తున్నట్లు అదికారులు గుర్తించారు. భవిత సిబ్బంది చేస్తున్న సేవకు అధికారులు కితాబిచ్చారు.

## జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర ఆదర్శప్రాయం

– వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర

తంబళ్లపల్లె, జనవరి 9, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసేవ కోసం చేపట్టిన ప్రజా సంకల్పయాత్రకు నేటికి నాలుగేళ్లు అయిందని అదే స్ఫూర్తితో ప్రజా సేవ చేసి ప్రజల గుండెల్లో నిలిచారని వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా వైఎస్ఆర్ సర్కిల్‌లో మండలంలోని వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాడు ప్రతిపక్ష నేతగా జగన్ ప్రజల కన్నీరు చూసి ప్రజా సంకల్ప యాత్రతో అధికారం చేపట్టి నేడు వారి కన్నీరు తుడిచి వారిలో ఆనందాన్ని చూపినట్లు చెప్పారు. తొలుత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూజలు నిర్వహించి అనంతరం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని కీర్తిస్తూ జయజయ ద్వానాలు మోగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, ములకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజినీ సురేంద్ర, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, వైకాపా యువ నేత ఎర్రగుండ్ల శివారెడ్డి, కోఆప్షన్ మెంబర్ జమాల్‌బాషా, ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డి, మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, మండల వైస్‌ప్రెసిడెంట్ కరీం, సర్పంచులు శ్రీనివాసులు, నీలూఫర్, విజయలక్ష్మి, అరుణ, ఎంపీటీసీలు సరోజమ్మ, మహేష్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవులకు అదనపు బస్సులు

ఆర్టీసి డిపో మేనేజర్

మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :

సంక్రాంతి సెలవులు సందర్భంగా విద్యార్థులకు సౌకర్యార్థంగా అదనపు ఆర్టీసి బస్సులు నడపనున్నట్లు వన్‌డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యంగా కడప, రాజంపేట, అనంతపురం, మదనపల్లె, పీలేరు, రాయచోటి, చిత్తూరు, పలమనేరు ప్రాంతాలకు సంబంధించి అవసరమున్న బస్సులు నడపనున్నట్లు తెలిపారు. ఆయా డిపో మేనేజర్లు ఆయా ప్రాంతాలకు రద్దీకి అనుగుణంగా తిరుపతి ఏటిఎం సూచనల మేరకు బస్సులు నడపనున్నట్లు తెలిపారు. ప్రయాణీకులకు సౌకర్యార్థంగా ఆర్టీసి బస్సులు నడపనున్నట్లు తెలిపారు. ఆర్టీసిని ఆదరించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ప్రజా ఫిర్యాదులపై తక్షణం చర్యలు

డిఎస్‌పి కేశప్ప

మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త:



ప్రజా ఫిర్యాదులపై తక్షణం చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్‌పి కేశప్ప తెలిపారు. సోమవారం డిఎస్‌పి కార్యాలయంలో జరిగిన స్పందనా కార్యక్రమంలో మదనపల్లె సబ్‌డివిజన్‌కు సంబంధించి పలువురు సమస్యలపై విన్నవించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ సమస్యను బట్టి గడువులోపు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా క్రిమినల్ కేసులకు సంబంధించి తక్షణం స్పందించడం జరుగుతుందన్నారు. సంక్రాంతి సందర్భంగా ఎక్కడా కోడి పందాలు, జూదం నిర్వహించినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీసులు అనుమతులు లేకుండా ర్యాలీలు, బహిరంగ సభలు, రోడ్ షోలు నిర్వహించిన సంబంధిత వారిపై చర్యలు ఉంటాయన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకొంటామన్నారు.

## స్పోర్ట్స్ గేమ్స్‌లో గోల్డన్‌వ్యాలీ విద్యార్థుల ప్రతిభ

కురబలకోట, జనవరి 9 ప్రభాతవార్త :




ఇంటర్ పాల్‌టెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో గోల్డన్‌వ్యాలీ పాల్‌టెక్నికల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారని కరస్పాండెంట్ ఎన్‌వి.రమణారెడ్డి తెలిపారు. పలమనేరులో ఈనెల 6, 7వ తేదీల్లో నిర్వహించిన ఈ ఆటలపోటీల్లో బ్యాట్‌మెంటన్ సింగిల్స్‌లో పద్మావతి ఉమెన్స్ కాలేజ్ గోల్డన్‌వ్యాలీ విద్యార్థులు తలపడగా హోతిశ్రీ విజయం సాధించింది. బ్యాట్‌మెంటన్ డబుల్స్‌లో పలమనేరుకు చెందిన కళాశాల, గోల్డన్‌వ్యాలీ విద్యార్థులు తలపడి విజేతలుగా నిలిచారు. వందమీటర్ల రన్నింగ్‌లో అక్షయ్ మూడవస్థానం, స్పందన రన్నర్‌గా నిలిచారు. ఈ విద్యార్థులను కళాశాల ఛైర్మెన్ రమణారెడ్డి, ఫిజకల్ డైరెక్టర్ రాజేంద్ర, కళాశాల అకడమిక్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, విద్యార్థులను అభినందించారు.

## వ్యవసాయ మంత్రిని కలిసిన ఛైర్మెన్

కురబలకోట, జనవరి 9 ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని సోమవారం అంగళ్ళు మార్కెట్‌కమిటీ ఛైర్మెన్ డిఆర్.ఉమాపతిరెడ్డి కలిశారు. సోమవారం పొట్టిశ్రీరాములు జిల్లా నెల్లూరులో మంత్రిని కలిసి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. వ్యవసాయ మార్కెట్‌కు అవసరమగు స్థలాన్ని రెవెన్యూ అధికారులు అప్పగించారని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిధుల కోసం వివిధపనులుచేపట్టేందుకు పాలకమండలి ఆమోదంతో ప్రభుత్వానికి నివేధికలు పంపడం జరిగిందన్నారు. నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి చొరవ చూపాలని మంత్రికి ఛైర్మెన్ విన్నవించారు. అనంతరం మంత్రిని శాలువతో సన్మానించారు. ఆయన వెంట మార్కెట్‌కమిటీ కార్యదర్శి కుమార్, డైరెక్టర్లు వసంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక కుమారుడు ఆత్మహత్య

మదనపల్లెక్రైం, జనవరి 9 ప్రభాతవార్త:



తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం మదనపల్లెలో జరిగింది. బాధితుల కథనం మేరకు పట్టణ శివార్లలోని ఎస్‌వీఆర్ లేవుట్‌కు చెందిన సుబ్రమణ్యం ఆచారి గత పదిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుమారుడు జశ్వంత్‌ఆచారి(26) బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను తండ్రి దహనక్రియలకు హాజరైన కుమారుడు తండ్రి పెద్దకర్మ పూర్తికాగానే తల్లి సరస్వతి శనివారం ముత్తూరుకు వెళ్ళింది. ఆదివారం ఇంట్లో ఒంటరిగా ఉన్న జస్వంత్ తండ్రిలేని జీవితం వద్దనుకొని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంట్లో నుంచి జస్వంత్ రాకపోవడంతో అనుమానం వచ్చిన స్ధానికులు గదిలోకి చూడగా అపస్మారక స్తితిలో పడి ఉండడాన్ని గమనించారు. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. పోలీసులు మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రి మార్చురికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఒకటో పట్టణ ఎస్ఐ తెలిపారు.

## 106మంది పాత నేరస్థులు బైండోవర్

మదనపల్లెక్రైం, జనవరి 9 ప్రభాతవార్త:



106 మంది పాత నేరస్తులు బైండోవర్ చేసినట్లు ఒకటవ పట్టణ ఎస్ఐ హరిహరప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో కోడిపందెం, జూదం సారా, అక్రమ మద్యం విక్రయాలు చేసిన పాత నేరస్థులు 106మందిని బైండోవర్ చేసి తహశీల్దార్ ఎదుట హాజరు పరిచినట్లు తెలిపారు. బైండోవర్ అయిన వారు మరోసారి ఇలాంటి జూదం ఆడితే రూ.లక్ష చొప్పున జరిమానా చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎవరైనా 3సార్లు వరుసగా కేసులో పట్టుబడితే వారిని జిల్లా బహిష్కరణ చేస్తామన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే చర్యలు

రామసముద్రం, జనవరి 9 ప్రభాతవార్త:



మండలంలోని ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే చర్యలు తప్పవని ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. సోమవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా వాహనాలను అడ్డంగా పెట్టి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారని,పార్కింగ్ సూచించిన ప్రదేశాల్లో వాహనాలు ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్‌తో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతోందన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ రవీంద్రబాబు, ఏఎస్ఐ వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపి పర్యటనను విజయవంతం చేయాలి

రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ ఇక్బాల్‌అహ్మద్‌ఖాన్

కలికిరి, జనవరి 9 ప్రభాతవార్త :



మండలంలో మంగళవారం పర్యటించనున్న రాజంపేట పార్లమెంటు ఎంపి మిథున్‌రెడ్డి పర్యటనను వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు విజయవంతం చేయాలని రాష్ట్రమైనార్టీ కార్పోరేషన్ ఛైర్మెన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ పిలుపునిచ్చారు. సోమవారం కలికిరిలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ మంగళవారం ఎంపి ఉదయం ఈద్గాను ప్రారంభిస్తారన్నారు. అక్కడ నుంచి కలికిరిలోని అమరనాథ్‌రెడ్డికాలనీ మసీదు, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌వీధిలో ఉన్న మసీదును, ఇందిరిమ్మ కాలనీలో ఉన్న మసీదును, బీడి కాలనీలోని మసీదును, క్రాస్‌రోడ్డు మసీదును, చెరువుముందరపల్లెలోని మసీదు, రాజువారిపల్లె, కొర్లకుంటల్లో ఉన్న మసీదులకు వెలుతారన్నారు. ఇదివరకే ఎంపి మిథున్‌రెడ్డి, ఎంపిపి నూర్జాహాన్, ఆమె తనయుడు వైసిపి యువ నాయకుడు వేంపల్లి బావాజి అభ్యర్థన మేరకు మసీదుల అభివృద్ధికి రూ.43లక్షలు నిధులు మంజూరు చేశారన్నారు. అదే విధంగా వెలుగు కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన దివంగతముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఎంపి ఆవిష్కరిస్తారన్నారు. అనంతరం ఇందిరమ్మ కాలనీ, పిఎల్ఆర్‌సి భవనం వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న ఆర్ఓ వాటర్‌ప్లాంటు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని ఇక్బాలఅహమ్మద్ పేర్కొన్నారు. ఈసమావేశంలో వైసిపి నాయకులు మెహిద్దీన్, మైనార్టీ నాయకులు వేంపల్లి బావాజి, మండల కోఆప్షన్ మెంబర్ రిజ్వాన్, నాయకులు మల్లికార్జున, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్తసంపద షెడ్డు నిర్మాణానికి రూ.9లక్షలు

కురబలకోట, జనవరి 9 ప్రభాతవార్త:



కురబలకోట గ్రామ పంచాయితీకి చెందిన చెత్త సంపద షెడ్డు నిర్మాణానికి రూ.9లక్షలు కేటాయించారు. ఇందులో భాగంగా సోమవారం షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. జేసిబితో అక్కడ చెత్తా చెదారాన్ని వివిధ చెట్లను తొలగించారు. మొదటి విడతలో షెడ్డు నిర్మాణానికి మండల పరిషత్ నుంచి రూ.3లక్షలు, గ్రామ పంచాయితీ నుంచి రూ.6లక్షలు చొప్పున చేపట్టనున్నట్లు సర్పంచ్ సుజాత మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దస్తగిరిసాబ్, ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, ఈఓఆర్‌డి అబ్దుల్‌సుకూర్, పంచాయితీ కార్యదర్శి శేషగిరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

కురబలకోట, జనవరి 9 ప్రభాతవార్త :



రాష్ట్ర ఉపాధ్యాయసంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి దస్తగిరిసాబ్ మండల ప్రత్యేక ఆహ్వానితులు జడ్పిటిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రతి టీచర్ అంకితభావంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, ఎంఈఓ ద్వారకనాథ్, ఎస్‌టియూ నాయకులు సుబ్బారెడ్డి, రామ్మూర్తినాయక్, మధూకర్‌రెడ్డి, క్రిష్ణప్ప, రమణప్ప, టీచర్లు పాల్గొన్నారు.

## వాహనంతో సహా ఎర్ర చందనం స్వాధీనం

పీలేరు, జనవరి 9 ప్రభాతవార్తః



వాహనంతో సమా 344 కిలో ల ఎర్రచందనం స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్ఆర్ఓ వెంకటరమణ తెలిపారు. ఈసందర్భంగా సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీలేరు డివిజన్ ఫ్లయింగ్ సాక్వాడ్ డీఎఫ్ఓ కిరణ్‌గారికి అందిన రహస్య సమాచారం మేరకు తాము తమ సిబ్బందితో కలిసి కడప-చిత్తూరు జాతీయ రహదారిలో అశోక్‌నగర్ వద్ద కాపుకాచామన్నారు. రాత్రి ఒక గంట సమయంలో ఓ వాహనం రాగా తమనకు చూసి వాహనాన్ని వదిలి అందులోని వ్యక్తులు పారిపోయారు. అర్ధ రాత్రి కావడంతో చీకటిలో పట్టుకోలేకపోయామన్నారు. వాహనాన్ని తనిఖీచేయగా అందులో 344 కిలోలు గల 11 ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గర్తించామన్నారు. వాటిలో పాటు ఏపీ37 టీసీ 3259 నెంబరు గల వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేస్తున్నామన్నారు. వీటి విలువ సుమారు రూ.14 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈదాడిలో సిబ్బంది కుప్పుస్వామి, దేవేంద్ర, చరణ్ పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వధ్యేయం

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :



ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేపట్టి నాలుగేళ్ళు పూర్తి అయిన సందర్భంగా సోమవారం తట్టివారిపల్లె వద్ద ఉన్న వైఎస్.విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నిరుపేదల సంక్షేమం కోసం వైకాపా ప్రభుత్వం అనేకప థకాలను ప్రవేశపెట్టిందన్నారు. ముఖ్యంగా అర్హులైన వారందరికి పథకాలను అందించేందుకు నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రజాసంకల్పయాత్రలో ప్రజలు సమస్యలు తెలుసుకునే ఈ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గత మూడున్నరేళ్ళల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి పథకాలను మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజసంపద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్ అజాం, జడ్పిటిసి ఉదయ్‌కుమార్,కౌన్సిలర్లు, మార్కెట్ యార్డు డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, నాయకులు ఇర్ఫాన్‌ఖాన్, బాలగంగాధర్‌రెడ్డి, రహీం, దండు కరుణాకర్‌రెడ్డి పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోరీ కేసులో ముగ్గురు అరెస్టు

రూ.4లక్షలు నగదు స్వాధీనం

మదనపల్లెక్రైం, జనవరి 9 ప్రభాతవార్త:



కోర్టు ఆవరణంలో చోరీకి పాల్పడిన ముగ్గరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మదనపల్లె డిఎస్‌పి కేశప్ప తెలిపారు. వారి నుంచి రూ.4లక్షలు నగదును స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. మదనపల్లె మండలం మ్రిపల్లె పంచాయితీ ఇసుక నూతనపల్లెకు చెందిన విజయకుమార్ వలసపల్లె పంచాయితీ మొలకలదిన్నెకు చెందిన మధుసూదన్, హరిబాబులు రియల్‌ఏసెటట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. మధుసూదన్ నిమ్మనపల్లె మండలం నడిగడ్డకు చెందిన లక్ష్మీపతినాయుడులు ఇద్దరూ కలసి మొలకలదిన్నె సమీపంలో ఒకటన్నర ఎకరా పొలం కొనుగోలు చేశారు. అయితే ఆ పొలంలో తనకు భాగం ఉందని కలికిరికి చెందిన రామచంద్రారెడ్డి మదనపల్లె కోర్టులో కేసు వేశారు. దీంతో ఇరుపక్షాల పెద్ద మనుష్యులు నాలుగు లక్షల రుపాయలు రామచంద్రారెడ్డికిచ్చేలా తీర్మాణం చేశారు. గతనెల 29న మదనపల్లె కోర్టులోకి నగదు తీసుకొచ్చిన మదుసూదన్ లక్ష్మీపతినాయుడులో న్యాయవాది సమక్షంలో రామచంద్రారెడ్డికి ఇచ్చిన కేసును రాజీ చేసుకొన్నారు. నగదును రామచంద్రారెడ్డి తీసుకొంటున్న సమయంలో విజయకుమార్, హరిబాబులు డబ్బులు లాక్కొని కారులో తీసుకొని వెళ్ళిపోయాడు. జరిగిన మోసాన్ని గుర్తించిన రామచంద్రారెడ్డి మదనపల్లె ఒకటవ పట్టణ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న విజయకుమార్, హరిబాబు, మదుసూదనలపై చోరీ కేసు నమోదు చేశారు. సోమవారం వీరు ముగ్గరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి నాలుగు లక్షలు నగదును స్వాధీనం చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.కార్యక్రమంలో రూరల్ సిఐ శివాంజనేయులు, ఎస్ఐ హరిహరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్బిణీల కోసం ప్రత్యేక శిబిరం

నిమ్మనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన నిమ్మనపల్లె ప్రభుత్వాసుపత్రిలో సోమవారం ప్రధాన మంత్రి సురక్ష అభియాన్ పథకం కింద 60మంది గర్బిణీలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అందులో ఐరిస్కగల గర్బిణీలకు నెల రోజులు పాటు ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నట్లు వైద్యాధికారి జులేఖబేగం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

పీలేరు, జనవరి 9 ప్రభాతవార్తః



అన్నమయ్య జిల్లా రాయచోటిలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో అంబేద్కర్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి సుభాష్ ఆర్డీవో సత్యనారాయణశెట్టికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పీలేరు మండలంలో అంబేద్కర్ భవనం కోసం స్తలం కేటాయించాలని జిల్లా , మండల స్థాయి అధికారులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. అనువులేని చోట స్థలాన్ని కేటాయించారు. ఐతే పలేరు మండలంలో ప్రభుత్వ భూముల దురాక్రమణలో భాగంగా గూడరేవుపల్లె గ్రామ రెవెన్యూ దాఖల సర్వే నెంబరు 200-3లో 0.53 సెంట్ల భూమిని రెవెన్యూశాఖ స్వాధీనం చేసుకున్నారు. కావున ఆస్థలాన్ని అంబేద్కర్ భవనం కొరకు కేటాయించాలని కోరగా డీఆర్‌ఓగారు జిల్లా ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

## పేకాటరాయుళ్ళ అరెస్ట్

పెద్దమండ్యం జనవరి 9 ప్రభాతవార్త



పాపేపల్లె పరసరప్రాంతంలో జూదం నిర్వహిస్తున్న వారిపైసోమవారం పెద్ద మండ్యం ఎస్ఐవెంకటేష్ సిబ్బందితో దాడిచేసి 7మందిపేకాట రాయుళ్ళను అరెస్టుచేశారు.వారివద్దను ండి రూ15,250 రూపాయలు పేకలును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.వీరిపైకేసునమోదు చేసినట్లు తెలిపారు.పాపేపల్లె,తూర్పుప్రాంతంలో చెట్టుకింద జూదంఆడుతున్నట్లు సమాచారం రావడంతోదాడి చేశామన్నారు.పాపెపల్లె,వెలిగింటి వారిపల్లెకు చెందినవారు ఉన్నారు.జూదం, కోడిపందాలు నిర్వహిస్తే కఠనచర్యలు మరియు కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడిన బహిరంగప్రదేశాల్లో మద్యంసేవించిన చట్టరీత్యాకేసులు తప్పవని హెచ్చరించారు.

## వైకాపా అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :

వైకాపా అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని నియోజకవర్గ టిడిపి నాయకులు శ్రీరామనేని జయరామ్‌నాయుడు తెలిపారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనలో భాగంగా టిడిపి నాయకులపై పోలీసులు అక్రమకేసులు బనాయించారన్నారు. పోలీసులే తప్పుడు ఫిర్యాదులతో ఎఫ్ఐఆర్‌లు రాసి అరెస్టులు చేయడం తీవ్ర అన్యాయమన్నారు. వైసిపి నేతల సూచనల ప్రకారమే టిడిపి కార్యకర్తలను అరెస్టు చేశారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే తప్పుడు కేసులు బనాయించిన పోలీసులకు మూల్యం తప్పదన్నారు. శాంతిభద్రతలు పరిరక్షించాల్సిన పోలీసులే ఇలా వ్యవహరించడం భావ్యం కాదన్నారు. నేటికి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిరామారావు ముఖ్యమంత్రిగా ప్రమాణీస్వీకారం చేసి 40ఏళ్ళు పూర్తి అయ్యిందన్నారు.

## పాపయ్యనాయుడు మృతి బాధాకరం

తెలుగుదేశం నాయకులు పంతగాని నరసింహప్రసాద్

రైల్వేకోడూరు రూరల్, జనవరి 9 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని బయనపల్లె గ్రామానికి చెందిన పాపయ్యనాయుడు ఆకస్మికంగా మృతి చెందడంతో సమాచారం తెలుసు కొన్న రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్‌లు అన్నారు. సోమవారం మండలంలోని బయనపల్లె గ్రామంలో మృతుడి స్వగృహం నందు పాపయ్యనాయుడుకు పూలమాలలతో నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చిట్వేలి మండలానికి చెందిన కట్టా గుండయ్యనాయుడు, కూని చంద్రయ్య, అమర్, హరి, కస్తూరి దినేష్, పలువురు తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

**టిడిపి ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి**



**ప్రొద్దుటూరు జనవరి 9 ప్రభాతవార్త :**

రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్న రాష్ట్ర ప్రజలకు సంక్షేమం చేయాలన్న తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు కే సాధ్యమని జై శ్రీరామ్ రాబోయే ఎన్నికలలో టిడిపిని ఆశీర్వదించాలని ప్రొద్దుటూరు టిడిపి ఇన్ఛార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 9వ వార్డులో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి ప్రతి గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఇంటి పన్నులు అధిక ధరలు చివరకు చెత్త పన్ను వసూలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని తిరస్కరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిబంధనల పేరుతో అర్హులైన వృద్ధులు వికలాంగులు వితంతువులకు పెన్షన్లను రద్దు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు కరెంటు షాక్ తగిలేలా కరెంటు చార్జీలను పెంచి పేద ప్రజలకు మోయలేని భారాన్ని మోపారని వివరించారు. రాష్ట్రంలో చేతకాని పాలనతో ఆర్థిక ఎమర్జెన్సీ పరిస్థితులను జగన్ ప్రభుత్వం తెచ్చిందన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని గద్దె దింపి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి చేసుకుంటేనే రాష్ట్రం అన్ని రంగాలలో దూసుకెళ్తుందని ఆయన ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వివిఎస్ మముక్తియార్ , పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, కరీముల్లా, షఫీ, మస్తాన్, సుర సుర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా కన్వీనర్లు

**-ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి**



**పులివెందుల రూరల్, జనవరి 9, ప్రభాతవార్త :**

ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా సచివాలయ కన్వీనర్లు సిబ్బందితో సమన్వయంతో వ్యవహరించి తమ కర్తవ్యాలను నిర్వహించాలని అన్నారు. సోమవారం వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లతో పులివెందులలో ఆత్మీయ సమావేశం నిర్వహించగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆనాడు చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర నేటితో నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా దివంగత నేత వైఎస్ఆర్‌కు నివాళులర్పించి నాయకులతో కలిసి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కేకు కట్ చేసి అక్కడకు వచ్చిన వారికి అందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటి పథకాలతో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన సాగించి నేటికి పేద ప్రజల గుండెలోల చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. మహానేత అడుగుజాడల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగుతూ విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ఎనలేని సేవలు చేసేందుకు కృతనిశ్చయంతో పనిచేస్తున్నారన్నారు. పులివెందుల ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి చూపుతున్న చొరవ ఎంత కొనియాడినా తక్కువే అవతుందన్నారు. గత డిసెంబరులో రూ.184కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం ప్రారంభోత్సవాలు నిర్వహించారని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధిని పులివెందుల ప్రజలు చూస్తారన్నారు. అర్హత గల ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా కన్వీనర్లు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, సింహాద్రిపురం మార్కెట్ కమిటి అధ్యక్షుడు వెన్నపూస రామమోహన్‌రెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆదాయ పెరుగుదలకు సిబ్బంది కృషి చేయాలి

**పులివెందుల రూరల్, జనవరి 9, ప్రభాతవార్త :**



పులివెందుల మున్సిపాలిటీ ఆదాయ వనరుల పెరుగుదలకు సిబ్బంది కృషి చేయాలని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, కమీషనరు నరసింహారెడ్డి, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్ల అధ్యక్షతన వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తయారు చేసిన వార్షిక బడ్జెట్ వివరాలను తెలియజేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.9.51కోట్ల ప్రారంభ నిల్వగా చూపుతూ రెవెన్యూ ఆదాయం మూలధన ఆదాయం, తాగునీటి సరఫరా, డ్రైనేజి నిర్వహణ, సిబ్బంది ఈతభత్యాలు, తదితర వాటికి బడ్జెట్ కేటాయింపులకు ఆమోదముద్ర వేశారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వనరులపై మరింత దృష్టి పెట్టాలని, రానున్న కాలంలో నిరుపయోగ నివాస స్థలాలపై పన్ను విధించే చర్యలపై మరింత శ్రద్ధ పెట్టాలని సిబ్బందికి సూచించారు.

# క్రీడా పోటీలలో పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

**పులివెందుల, జనవరి 9, ప్రభాతవార్త :**



ప్రొద్దుటూరులో ఈనెల 7న నిర్వహించిన జిల్లాస్థాయి ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ విద్యార్థుల క్రీడలలో సింహాద్రిపురం పాలిటెక్నిక్ విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచి మొదటి, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. సుమారు 25 కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొనగా సింహాద్రిపురం పాలిటెక్నిక్ విద్యార్థులు మంచి ప్రతిభ కనపరచడం పట్ల ప్రిన్సిపల్ తాతాజి విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. క్రీడల అభివృద్ధికి మరింత దృష్టి పెడతామన్నారు. కార్యక్రమాల్లో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

**టి.సుండుపల్లి.జనవరి 09 ప్రభాతవార్త**



మండలంలోని పెద్దినేనికాల్వ గ్రామానికి చెందిన కొమ్మూరి మల్లికార్జునరెడ్డి ఉద్యోగ నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లారు. రెడ్డి సంఘం ఎన్ఆర్ఐ విభాగ అధ్యక్షునిగా ఉండి, తన సొంత గ్రామంలోని తోటిపల్లిలోని రామాలయ నిర్మాణానికి తన వంతుగా 50000 రూపాయలు ఆర్థిక సాయం చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఆలయ నిర్మాణము అభివృద్ధిలో కూడా సాయంగా ఉంటానని తెలిపినందుకు తోటిపల్లి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# జీవో నెం.1 అప్రజాస్వామికం



**వేంపల్లె, జనవరి 9, ప్రభాతవార్త :**

కందుకూరు దుర్ఘటనలను సాకుగా చూపి రహదారుల మీద ర్యాలీలు, సమావేశాలు నిషేధిస్తూ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం జీవోనెం.1 విడుదల చేయడం అప్రజాస్వామికం, రాజ్యాంగ వ్యతిరేకమని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. సోమవాం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవోనెం.1 భారత రాజ్యాంగం 19వ అధికారణ ద్వారా పౌరుడికి ప్రసాదించిన ప్రాథమిక హక్కు అయిన భావ ప్రకటన స్వేచ్ఛకు వ్యతిరేకం అన్నారు. ముఖ్యమంత్రి జగన్ అభద్రతా భావంతో ఓటమి ఫోబియాతో కొట్టుమిట్టాడుతున్నట్లు వివరించారు.ఎన్టీఆర్ చైతన్యయాత్ర, వైఎస్ఆర్ చంద్రబాబు, జగన్ పాదయాత్రకు కూడా రహదారులపైనే నిర్వహించారని, ఈ విషయాన్ని జగన్ మరిచిపోవడం దురదృష్టకరం అని ధ్వజమెత్తారు. దుర్మార్గమైన, అప్రజాస్వామికమైన చీకటి జీవోను వెంటనే ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేశారు.

# జగన్ పాలనలో ప్రజలు విలవిలా...!

**-జగన్ ఆస్తులు కళ కళ....!! -మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి**

**రాయచోటి.జనవరి 09 ప్రభాతవార్త**



రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలు విలవిలలాడుతున్నారని జగన్‌మోహన్ రెడ్డి ఆస్తులేమో కళ కళలాడుతున్నాయని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాయచోటి పట్టణం 12వ వార్డులోని రెడ్డిస్ కాలనీలో సోమవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి రా ష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయనకు పార్టీ కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో జరుగుతున అన్యాయాలు గురించి ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో వస్తున్న అపూర్వ స్పందన చూస్తే జగన్ ప్రభుత్వంపై ప్రజలకు ఎంతటి వ్యతిరేఖత ఉందో అర్థమవుతోందన్నారు. రాష్ట్రంలోని రైతులు మహిళలు వ్యాపారస్తులు పెట్టుబడిదారులు విద్యార్థులు ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరూ ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనుకుంటున్నారని, జగన్‌ను నమ్మి ఓట్లు వేసి గిలిపించిన అన్ని వర్గాల ప్రజలను జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రజలలోకి తీసుకెళుతున్న చంద్రబాబు నాయుడును కట్టడి చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పెట్టుకుందని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నర సంవత్సరాల పాలనలో పెరగని వస్తువుల ధరలు ఏమైనా ఉన్నాయేమో ఆ పార్టీలోని ఎమ్మెల్యేలే చెప్పాలని ఆయన కోరారు. వైసిపి నాయకులు భూ కబ్జాలకు అరాచకాలకు అడ్డే లేకుండా పోయిందని, ఇవన్నీ చూసి ఎన్నికల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని రమేస్‌కుమార్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీ సాధిస్తుందని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తారని ఆయన జోష్యం చెప్పారు. వైసిపి పాలనలో ఫస్ట్ క్లాస్ కార్యకర్తలు రకరకాల దందాలు చేసి సంపాదించడం, సెకండ్ క్లాస్ థర్డ్ క్లాస్ కార్యకర్తలు ఏమైనా పనులు వస్తాయేమో అని ఇంకా ఎదురుచూస్తున్నారని రమేష్‌కుమార్ రెడ్డి చెప్పారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, పట్టణ అద్యక్షులు బోనమల ఖాదర్‌వలి, మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, హుస్సేన్, అతావుల్లా, జావీద్, జగదీష్, నసీబ్‌జాన్, రెడ్డిప్యారీ, జాబీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్‌యుబి పనులు త్వరగా పూర్తి చేయాలి

**జూనయర్ న్యాయమూర్తి కె.లత**



**నందలూరు, జనవరి 9 ప్రభాతవార్త**

మండల లీగల్‌సర్వీసెస్ కమిటి ఛైర్మన్ కెలత ఆదేశాల మేరకు రైల్వే అండర్‌బ్రిడ్జి రోడ్లు మరమ్మతులు చేయాలని రైల్వేడివిజన్ మేనేజర్‌వారికి నోటీసులు జారీ చేయడం జరిగిందని అన్నారు. ప్రధాన రహదారిలో రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుందని రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు నీటితో నిండిపోయి దోమలు పెరుగుతున్నాయని ఎస్.మహ్మద్‌అలీ అనే అడ్వకేట్ మండల లీగల్ సర్వీసెస్‌లో 28.11.2022న ఇచ్చిన అర్జీ పిఎల్‌సి నంబరు 58/2022గా నమోదు అయ్యిందని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా రైల్వే అధికారులు కోర్టుకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేయగా వారు నందలూరు లీగల్‌సర్వీసెస్ కమిటి ముందు హాజరై తమకు 15 రోజులు సమయం ఇవ్వాలని, రైల్వే అండర్‌బ్రిడ్జి, రైల్వేకి ఆనుకొని ఉన్న రోడ్డును పనులు పూర్తి చేస్తామన్నారు. సోమవారం రోడ్డు పనులు మొదలుపెట్టి ప్యాచింగ్ వర్కులను పూర్తి చేసి అండర్‌బ్రిడ్జి నుండి కాంక్రీట్‌ద్వారా నీరు నిల్వ ఉండకుండా పనులను ప్రారంభించారు. అలాగే బ్రిడ్జి లోపలి ప్రాంతంలో లైట్లను వేయాలని జడ్జి ఆదేశించారు. పనులు పూర్తయిన తర్వాత వాటిని పూర్తి చేయిస్తామని రైల్వే అధికారులు తెలిపారు.

# పేదల సంక్షేమమే జగన్ ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**

**రాయచోటి అర్బన్.జనవరి 09 ప్రభాతవార్త**



పేదల సంక్షేమమే జగన్ ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన మున్సిపల్ పరిధిలో నూతనంగా మంజూరైన పెన్షన్‌ల పంపిణీలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో 70 రూపాయల పెన్షన్‌ను మూడు నెలలు, నాలుగు నెలలకు అందించేవారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు జగన్ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 68.50 లక్షల పెన్షన్ అమలవుతున్నాయన్నారు. చేయూత, ఆసరా తదితర పథకాలతో అక్క చెల్లెమ్మల ఆర్థికంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని పేదల కోసం 6వేల ఇళ్లకు పైగా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాష మాట్లాడు తూ పార్టీలు, కులాలు, మతాలకతీతంగా అర్హతే ఆధారంగా ప్రభుత్వ పథకాలును అందిస్తున్నారన్నారు. మార్కెట్ కమిటి ఛైర్మన్ వండాడి వెంకటే శ్వర్లు మాట్లాడు తూ గతంలో పెన్షన్ రావాలంటే ఎవరయినా చనిపోతారా అని ఎదురు చూసేవా రన్నారు. ఆదర్శంగా జగన్‌పాలన సాగుతోందన్నారు. కార్యక్రమంలో హబీబుల్లా ఖాన్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఫయాజుర్ రెహమాన్, బేపారి మహమ్మద్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీభద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి పల్లకి సేవ

**రాయచోటి టౌన్.జనవరి 09 ప్రభాతవార్త**



రాయచోటి పట్టణం శ్రీ భద్రకాళీ సమేత శ్రీవీరభద్ర స్వామి దేవస్థానం నందు సోమవారం పల్లకి సేవ నిర్వహించారు. పల్లకి సేవ సందర్భంగా స్వామి అమ్మవారి పల్లకి ఉత్సవంలో కృష్ణయ్య స్వామి, శంకర స్వామి చంద్రశేఖర స్వామి, శశిధర్ స్వామి, అనంతరం అర్చక స్వాములు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఛైర్మన్ శ్రీమతి పోలంరెడ్డి విజయమ్మ ఆలయ ఈవో డివి రమణారెడ్డి, పాలకమండలి సభ్యులు నాగభూషణం, సురేష్‌కుమార్ పాల్గొన్నారని ఆలయ ఈవో రమణారెడ్డి తెలిపారు.

# బైజూస్ పాఠాలతో సమ్మేటివ్ పరీక్షలు

**-ఇబ్బంది లేదంటున్న విద్యార్థులు**

**-ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి**

**సంబేపల్లి.జనవరి 09 ప్రభాతవార్త**



ట్యాబ్‌లోని బైజూస్ పాఠ్యాంశాల ఆధారంగా తమ పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు సోమవారం నాడు సైన్స్ పరీక్షను నిర్వహించినట్లు సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. బైజూస్ పాఠ్యాంశాలను ట్యాబ్‌లలో చదివి పరీక్ష రాయడానికి ఎటువంటి ఇబ్బంది లేదని పాఠశాల నందు కల 97 మంది 8వ తరగతి విద్యార్థులు ఈ సందర్భంగా తెలియజేశారన్నారు. మంగళవారం నాడు కూడా 8వ తరగతి విద్యార్థులకు గణిత పరీక్షను ఇదే విధంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

# శ్రీవారి ఆలయానికి బీరువా వితరణ

**బద్వేలు అర్బన్, జనవరి 09 ప్రభాతవార్త :**



పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి దేవాదాయ శాఖ ఈవో శివయ్య మరియు ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ వెంకటరామిరెడ్డి, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఒక లక్షా 60 వేల రూపాయలు విలువ చేసే బీరువా లాకర్‌ను సాయి చైతన్య, గౌతమ్ జూనియర్ కళాశాల విద్యాసంస్థల అధినేత కీ॥శే॥ పంగా నరసింహారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, గౌతమ్ కళాశాల కరస్పాండెంట్ పంగా సౌజన్య లక్ష్మీ, ఎస్‌బివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వెంకటసుబ్బారెడ్డి, పి.అజితారెడ్డి, డా॥ బి.హరి హరతేజా చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, నెల్లూరు రోడ్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రస్తుతం అక్కడ ప్రత్యేక లాకర్ కోసం లక్షా 60 వేల రూపాయలు విలువ చేసే బీరువా లాకర్‌ను అందజేయడం జరిగిందని, రాబోవు రోజులలో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టే విధంగా కృషి చేస్తామని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సాంబయ్య, రాజు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలి

**బద్వేలు అర్బన్, జనవరి 09 ప్రభాతవార్త :**



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, అప్పుడే అన్ని విధాలుగా ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని ఎస్‌విసిఎం విద్యాసంస్థల ఛైర్మెన్ డా॥ వి.శ్రీనివాస కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ యం.చంద్రమోహన్, ఏవో ఎ.శివకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ పి.వి.ఎస్.ప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమింగ్ 2022-23 సంవత్సరంలో భాగంగా కడప జిల్లా స్థాయి పోటీలలో ప్రొద్దుటూరులో జరిగిన క్రీడలలో బద్వేలు ఎస్‌విసిఎం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అథ్లెటిక్స్ విభాగం 800 మీటర్ల రన్నింగ్‌లో పి.రాజశేఖర్ మొదటి స్థానం సాధించగా, బాల్ బ్యాడ్మింటన్‌లో రెండవ స్థానం కైవసం చేసుకోగా వారిని వారు అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా ఆసక్తిగా పాల్గొంటూ రాణించడం వలన భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**దువ్వూరు, జనవరి 9, ప్రభాతవార్త:**



సీఎం జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరించారు. లబ్ధి ఏ మేరకు చేకూరిందో వారికి తెలిపారు. రైతు భరోసా, అమ్మఒడి, వైఎస్ఆర్ చేయూత, ఆసరా వంటి పథకాల వల్ల పేదల జీవితాలు మెరుగుపడ్డాయన్నారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా సచివాలయ సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. గ్రామ వాలంటీర్లు వారి పరిధిలో వెంటనే తెలిపేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ ప్రధాన సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, సర్పంచ్ ఏరువ నాగులు, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, ఇతర అధికారులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# నెలాఖరులోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

**వేంపల్లె, జనవరి 9, ప్రభాతవార్త :**



వేంపల్లెలో కడప, పులివెందుల, రాయచోటి రోడ్డు విస్తరణ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందని, కావున ఇళ్ల స్థలాలు కోల్పోయిన వారు రహదారులు మరియు భవనముల శాఖ అధికారులు వేసిన మార్కింగ్ వరకు త్వరగా తొలగించుకుని మీ సొంత స్థలంలో తిరిగి నిర్మించుకుంటే అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు, వాటర్ గ్రిడ్‌కు సంబంధించిన పనులు ఈ మూడు రోడ్లలో రెండు వైపులా చేయాల్సి ఉందన్నారు. ప్రజలందరు గమనించి వేంపల్లె అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఈ పండుగపోయే లోపు మొదలుపెట్టి జనవరి నెలాఖరుకు మీ నిర్మాణాలు పూర్తి చేసుకోవాల్సిందిగా జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అధికారులే తొలగిస్తారన్నారు.

# అంగన్‌వాడీ పోస్టులకు 13లోగా దరఖాస్తు చేసుకోవాలి

**-ఐసిడిఎస్ ఇంచార్జ్ పిడి ధనలక్ష్మీ**



**రాయచోటి.జనవరి 09 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లాలోని వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకురాలు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తల నియామకం కొరకు ఈనెల 13వ తేదీ సాయంత్రం 5గంటల లోపల దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ ఇంచార్జ్ పిడి ఎం.ధనలక్ష్మీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేయు అభ్యర్థి స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలి. 01.07.2023వ తేదీనాటికి అభ్యర్థులు 21 సంవత్సరం దాటి 35 సంవత్సరాల లోపు వయస్సు కలవారై ఉండాలి. అమలవుతున్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తగిన అర్హతలు మరియు వెయిటేజిననుసరించి మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక ప్రక్రియ నిర్వహించబడునన్నారు. స్థానికత కొరకు ఆధార్, రేషన్, ఓటరు కార్డులతో పాటు సంబందిత తహశీల్దార్ జారీ చేసిన నివాస, స్థల ధృవీకరణ పత్రంను జతపరచవలెను. ఈ ప్రతాలన్నింటిలో ఒకే చిరునామాను కలిగి ఉండాలి. అలా ఉండని యెడల దరఖాస్తులను తిరస్కరించబడును. అంగన్‌వాడీ కార్యకర్తలకు దరఖాస్తు చేయు అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. సహాయకురాలు మరియు మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను. అలా అందుబాటులో లేనట్లయితే తదుపరి తరగతులలో అత్యధిక అర్హత కలిగిన అభ్యర్థిని పరిగణలోకి తీసుకొనబడుతుంది. అభ్యర్థులు విద్యార్హతకు సంబందించిన మార్కులు జాబితా, బదిలీ సర్టిఫికేట్, స్టడీ సర్టిఫికేట్ మరియు ఇతరత్రా జతపరచవలెను. అట్లు జతచేయని దరఖాస్తులు తిరస్కరించబడును.

# పరిమళించిన మానవత్వం

**అనాధ వృద్ధుడిని చేరదీసిన ఆశ్రమ నిర్వాహకులు**

**బద్వేలు అర్బన్, జనవరి 09 ప్రభాతవార్త :**



మున్సిపాలిటీ పరిధిలోని పోరుమామిళ్ల రహదారిలో మసీదు వద్ద గత కొన్నేళ్లుగా మహబూబ్ బాష అనే కురు వృద్ధుడు జీవించేవాడు. మల, మూత్రాలు సహితం అక్కడే విసర్జిస్తూ ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన గాండ్ల వీధి సచివాలయ శానిటేషన్ సెక్రటరి నాగేంద్ర, వాలంటీరు హైమావతిలు వివేకానంద సేవాశమం నిర్వాహకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డికి విషయాన్ని తెలియజేశారు. స్పందించిన వివేకానంద సేవాశమం నిర్వాహకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ఆ వృద్ధుడికి క్షవరం చేయించి, స్నానం చేయించి నూతన వస్త్రాలు తొడిగి కాశినాయన మండలంలోని ఓబుళాపురం గ్రామం వద్ద ఉన్న వివేకానంద ఆశ్రమానికి తీసుకెళ్ళారు. అయినవారు లేక, ఆదరించేవారు లేక రోడ్డు మీద నరకయాతన అనుభవిస్తున్న ఆ వృద్ధుడు నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుడిని చూసి చలించిన వివేకానంద సేవాశమం నిర్వాహకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ఆశ్రమానికి తీసుకొనిపోవడం పట్ల వారి సేవలకు పలువురు ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనాధలకు తమ ఆశ్రమంలో ఉచితంగానే అన్ని సేవలు అందిస్తున్నామన్నారు. ఎక్కడ అనాధలు ఉన్నా తమకు సమాచారం అందిస్తే వారికి అవసరమైన అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసేందుకు వివేకానంద సేవాశమం ఎల్లపుడు ముందుంటుందన్నారు.

# లబ్ధిదారులను చేతన్యం చేయాలి

**దువ్వూరు, జనవరి 9, ప్రభాతవార్త:**



మండలంలో పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులకు అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులను చేయాలని మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభాభవనంలో గృహ నిర్మాణం, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ సచివాలయాల వారీగా ఎన్ని నిర్మించారు. ఎన్ని పెండింగ్ ఉన్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఇళ్లు నిర్మించుకొనేలా చూడాలన్నారు. ప్రతి రోజు గృహ నిర్మాణంలో పురోగతి కల్పించాలని తెలిపారు. గ్రామ పచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు పూర్తి చేయాలన్నారు. మండలంలోని ఎడమడక, దువ్వూరు, చింతకుంట, గుడిపాడు జగనన్న కాలనీల్లో గృహాల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. మౌలిక వసతులు లేకుంటే వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ షఫీ, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ కు మండలం నుంచి ప్రాతినిధ్యం

**టి.సుండుపల్లి.జనవరి 09 ప్రభాతవార్త**



దక్షిణాంధ్రప్రదేశ్ రాష్ట్ర సమావేశాలు ఈనెల 7, 8 తేదీలలో కర్నూలు జిల్లా ఆదోనిలో జరిగినవి, కార్యక్రమంలో రాయలసీమలో జిల్లాలు, నెల్లూరు మరియు ఒంగోలు జిల్లాలలోని విహెచ్‌పి జిల్లాల కమిటి కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్మం గురించి ప్రస్తుతం పరిస్థితి గురించి హిందూ ధర్మ అభివృద్ధికి, హిందువులు ఐక్యతకు తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించడం అయినది, కమిటీల మార్పులు చేర్పులు చేయడమైనది, అన్నమయ్య జిల్లాకు నూతన అద్యక్షుడిగా పోకల ప్రభాకర్ మన్నూర్, రాజంపేట ఉపాధ్యక్షుడిగా ఎస్.రెడ్డెయ్యరాజు, సుండుపల్లి సహకార్యదర్శిగా జి.రెడ్డెయ్య, రాజంపేట కోశాధికారిగా తుంగ వెంకటరమణారెడ్డి, ఎర్రబల్లి రాజంపేట మందిరాల ప్రముఖగా ఎస్.నాగరాజ సుండుపల్లి నియమించడమైనది.

